సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఋణ సమ్మేళిత తనఖా ఒప్పందము

(జంతువులు, పశువులు, పంటలు, మొక్కలు, పనిముట్లు, యంత్రములు మొదలైన వాటికి సంబంధించి)

LOAN-CUM-HYPOTHECATION AGREEMENT

(ANIMALS LIVE STOCKS, CROPS, PLANTS, EQUIPMENTS, MACHINERIES ETC)

20______ సంవత్సరము________________నెల __________ తేదీన_____________లో సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఇక మీదట 'బ్యాంకు' అని వ్యవహరింప బడుతుంది. బ్యాంకు యొక్క వారసులకు, అనుదేశితులకు ఈ పదము వర్తిస్తుంది) పేర వ్రాయబడిన ఒప్పందం.

వ్రాసి ఇచ్చినవారు.

__________________నివాసి భారతీయుడు శ్రీ/ శ్రీమతి ____

ఇక మీదట 'ఋణ గ్రహీత'గా వ్యవహరింపబడతారు. సందర్భాన్ని బట్టి వ్యతిరేకార్థము ధ్వనించని యెడల ఋణ గ్రహీత అనే పదము అతని / ఆమె వారసులకు, నిర్వహణకర్తలకు, ఆస్తి వ్యవహర్తలకు, అనుదేశియులకు వర్తిస్తుంది.)

లేక

______________________ నివాసులు, భారతీయులు M/s ____

____ పేరుతో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న

భాగస్థులు

1________________________

2________________________

3________________________

ప్రత్యేకించి తేడా విభేదించితే తప్ప సంగ్రహముగా 'ఋణగ్రహీతలు'గా పరిగణింపబడతారు. 'ఋణగ్రహీతలు' అనే పదం వారితో బాటుగా వారి వారి వారసులకు, నిర్వహణకర్తలకు, ఆస్తి వ్యావహర్తలకు, అనుదేశితులకు, వారి వారసులకు వర్తిస్తుంది.

లేక

1________________________

2________________________

3________________________

4________________________

హిందూ అవిభక్త కుటుంబములోని మేజర్లు అయిన ఏకైక సహ భాగస్వామి / భాగస్వాములు వీరు, వీరితో బాటుగా సహ వారసులయిన మైనర్లతో సహా హిందూ అవిభక్త కుటుంబమునకు ____________________ కర్త / మేనేజరు

సదరు అవిభక్త కుటుంబము ______________ పేరుతో అవిభక్త కుటుంబ వ్యాపారము చేయుచున్నది. (వీరంతా ఇక మీదట ఋణగ్రహీతలుగా పరిగణింపబడతారు. మైనరు సహ వారసులు, మేజర్లు అయిన సహ వారసులు, వారి వారసులు నిర్వహణకర్తలకు, ఆస్తి వ్యవహర్తలకు, అనుదేశితులకు కూడా ఋణగ్రహీతలుగా పరిగణింపబడతారు)

లేక

______________ సహకార సంఘ లిమిటెడ్ ______________ చట్టము క్రింద సహకార సంఘముగా రిజిష్టరు కాబడి ______________ రాష్ట్రములో ______________ లో కేంద్ర కార్యాలయము కలిగియున్నది. (సందర్భానుసారముగా వ్యతిరేకార్థము ధ్వనించని యెడల సంక్షిప్తంగా 'ఋణ గ్రహీత' అని పిలవబడుతుంది. ఋణ గ్రహీత అనే పదము సదరు సొసైటీ యొక్క వారసులకు అను దేశితులకు వర్తిస్తుంది.)

లేక

______________ అనబడే అసోసియేషన్ సందర్భానుసారముగా వ్యతిరేకార్థము ధ్వనించని యెడల సంక్షిప్తముగా 'ఋణగ్రహీత' అని పిలవబడుతుంది. 'ఋణగ్రహీత' అనే పదము సదరు అసోసియేషన్ సభ్యుడు/లు, వారి వారి వారసులకు, నిర్వహణ కర్తలకు, ఆస్తి వ్యవహర్తలకు, అనుదేశితులకు వర్తిస్తుంది.

లేక

______________ లిమిటెడ్ కంపెనీ చట్టము, 1956 క్రింద రిజిష్టరు కాబడి ______________ లో కేంద్ర కార్యాలయమును కలిగియున్నది. ప్రత్యేకమైన పేరుతో వ్యవహరింపబడితే తప్ప సంక్షిప్తముగా 'ఋణగ్రహీతలు' అని వ్యవహరింపబడుతుంది. ఆ కంపెనీ వారసులకు అనుదేశితులకు కూడా వర్తిస్తుంది.

ఋణగ్రహీత / ఋణగ్రహీతల విజ్ఞప్తి మేరకు తేదీ ______________ గల అతని/వారి/దాని యొక్క / మా యొక్క దరఖాస్తు మేరకు ఋణగ్రహీత/ఋణగ్రహీతలకు ఈ క్రింది విధముగా ఋణ సౌకర్యము కలుగజేయుటకు బ్యాంకు అంగీకరించినది/ కలుగజేసినది. ఋణ సౌకర్యము దరఖాస్తు ఫారములో నిర్దేశించబడిన విధముగా మరియు / లేదా/శాంక్షన్ ఆర్డరు మరియు షెడ్యూలు / షెడ్యూల్సులో పొందుపరచబడిన విధముగా, ఈ క్రింది ఉదహరింపబడిన షరతులకు లోబడి ఉంటుంది. ఇవన్నీ ఈ ఒప్పందములోని భాగముగా పరిగణింపబడతాయి.

1. క్యాష్ క్రెడిట్ లిమిట్ ______________ రూ.______________ వరకు

(అక్షరాల ______________ రూపాయలు మాత్రమే)

2. ఓవర్ డ్రాఫ్ట్ లిమిట్ ______________ రూ.______________ వరకు

(అక్షరాల ______________ రూపాయలు మాత్రమే)

3. డిమాండ్ లోన్ ______________ రూ.______________ వరకు

(అక్షరాల ______________ రూపాయలు మాత్రమే)

4. టర్మ్ లోన్ ______________ రూ.______________ వరకు

(అక్షరాల ______________ రూపాయలు మాత్రమే)

i. ______________________________ రూ. ______________________________ వరకు

అక్షరాల ______________________________ రూపాయలు మాత్రమే)

మొత్తం రూ. ______________________ (అక్షరాల ______________________

______________________ రూపాయలు మాత్రమే).

(ఋణగ్రహీత/ఋణగ్రహీతలకు ఋణ సౌకర్యమునకు సంబంధించి పైవన్నీ విడివిడిగాను, ఉమ్మడిగాను కలిసి ఋణములుగా వ్యవహరించ బడతాయి.)

ఒప్పందము

బ్యాంకు ఋణ గ్రహీత / ఋణగ్రహీతలకు ఋణము/ఋణములు మంజూరు చేసినందుకు / చేయుటకు అంగీకరించినందుకు ప్రతిఫలముగా ఋణగ్రహీత/ ఋణగ్రహీతలు ఈ క్రింద ఇందు మూలముగా కనబరిచిన వాటిని బ్యాంకుకు మొదటి తనఖాగా కుదవ పెట్టడమైనది.

ఎ. (i) ఋణగ్రహీత / ఋణగ్రహీతలకు చెందిన గేదెలు/ దున్నపోతులు, ఆవులు, మేకలు, డైకాటిల్, ఎద్దులు, దూడలు, గొర్రె పిల్లలు, గుర్రములు, గాడిదలు, గుర్రము పిల్లలు, ఒంటెలు, పందులు వంటి మొత్తం పశుసంపద, ఇతర రకములైన జంతువులు

పైన ఉదహరింపబడినవి తెలంగాణ రాష్ట్రములోని ______________________ జిల్లా ______________________ తాలుకా / మండలం ______________________ గ్రామంలోని సర్వే నెంబర్ /ప్లాట్ నెం. __________ లోని ఋణగ్రహీత/ఋణగ్రహీతల ప్రాంగణంలో ఉన్న డైరీ ఫారం, ఫారం హౌస్ షెడ్, బారన్‌లో ఉన్న (లేక) మరేదైన ప్రదేశములో ఋణగ్రహీత/ఋణగ్రహీతల కోరిక మేరకు మరొకరికి అప్పగించబడినా, లేక మరొకరి పంపబడుచున్నా ఈ హామీ అమలులో ఉన్నంత కాలం అవి ఋణగ్రహీత / ఋణగ్రహీలకు చెందినపుడు ఈ తనఖా వర్తిస్తుంది అంతే గాకుండా

(ii) ఈ హామీ అమలులో ఉండగా, ఋణగ్రహీత, ఋణగ్రహీతలకు చెందిన పశువుల మేత, పౌడర్, మిల్క్ ఫాట్ల క్రొవ్వును పరీక్షించు యంత్రములు, మీగడను వేరు చేయు పరికరములు తూనికలు / కొలతలకు సంబంధించిన పరికరములు డైరీ యుటెన్‌సిల్స్ ఇతర విధములైన అన్ని రకములు డైరీ పరికరములు, యంత్రముల మొదలయినవి, మిగిలిన ఇతర అన్ని పనిముట్లు, పరికరములు, యుటెన్‌సిల్స్ ఎలక్ట్రిక్ మోటార్లు, ఎలక్ట్రిక్ పరికరములు లిఫ్రిజిరేటర్లు, ఫ్రీజర్లు, ఎయిర్‌కండిషనర్లు వాటి విడిభాగములు, స్టోర్సు రీప్లేస్‌మెంట్లు, అక్సెసరీలు, వాటికి సంబంధించినవి, మరియు అన్ని రకముల లాగుడు బండ్లు, వాహనములు ఋణగ్రహీత ప్రాంగణం, డైరీఫారం, ఫారం హౌస్, లేక గొడౌన్‌లలో ఉన్నవి లేక నిల్వచేయబడినవి మరేదయినా ప్రదేశములో ఋణగ్రహీత/ఋణగ్రహీతల కోరిక మేరకు మరొకరికి అప్పగించబడిన లేక మరొకరికి పంపబడుచున్న వాటికి కూడా (పైన ఉదహరింపబడినది) ఈ తనఖా వర్తిస్తుంది.

బి. (i) ఈ హామీ అమలులో ఉండగా ఋణగ్రహీత/ఋణగ్రహీతలకు చెందిన తెలంగాణ రాష్ట్రములోని ______________________ జిల్లా ______________________ తాలుకా / మండలం ______________________ గ్రామంలోని ______________________ సర్వే నెంబర్/ప్లాట్ నెంబరులో గల ఋణగ్రహీత/ఋణగ్రహీతలకు

చెందిన చెరువులు / కుంటలు / సరస్సులలో పెంచబడిన లేక పెంచబడే మొత్తం చేపలు, రొయ్యలు, ఎండ్రకాయలు, పీతలు బొక్కడములు (తపుటి పాములు) మరియు ఇతర రకముల చేపలకు ఈ తనఖా వర్తిస్తుంది. పైన ఉదహరింపబడినది మరేదైనా ప్రదేశములో ఋణగ్రహీత/ఋణగ్రహీతల కోరిక మేరకు మరొకరికి అప్పగించబడినా, లేక మరొకరికి పంపబడుచున్నా ఈ తనఖా వర్తిస్తుంది మరియు

బి. (ii) ఈ హామీ అమలులో ఉండగా ఋణగ్రహీత/ఋణగ్రహీతలకు చెందిన చేపల దాణా (ఏ రూపములో ఉన్నప్పటికి). పైపులైన్లు, వలలు, ఫ్లొట్లు, సింకర్లు, పడవలు, యంత్రములు, కంటైనర్లు, ఎలక్ట్రిక్ మోటార్లు పరికరములు, విడి భాగములు, స్పేర్స్ రీప్లేస్‌మెంట్స్ ఆక్సెసరీలు, లాగుడు బండ్లు అన్ని రకముల ఇతర వాహనములు ఋణగ్రహీత/ఋణగ్రహీతల ప్రాంగణం, ఫిష్‌ఫారం, ఫారం హౌస్‌లలో ఉన్నవి లేక ఉంచబడినవి). అదే విధముగా పైన ఉదహరింపబడినది మరేదయినా ప్రదేశములో ఋణగ్రహీత/ ఋణగ్రహీతల కోరిక మేరకు మరొకరికి అప్పగించబడినా లేక మరొకరికి పంపబడుచున్నా ఈ తనఖా వర్తిస్తుంది.

సి. (i) ఈ హామీ అమలులో ఉండగా ఋణగ్రహీత/ఋణగ్రహీతలకు చెందిన తెలంగాణ రాష్ట్రములోని ______________ జిల్లా ______________ తాలుకా/మండలం ______________ గ్రామంలోని ______________ సర్వే నెంబరు/ప్లాట్ నెంబరులో గాని, లేక మరేదయినా ప్రదేశములో గాని ఋణగ్రహీత/ఋణగ్రహీతలకు చెందిన ప్రాంగణం లేదా పౌల్ట్రీ ఫారం లేదా ఫారం హౌస్‌లలో ఉండే మొత్తం కోడిపెట్టలు, కోడిపుంజులు, కోడి పిల్లలు, బ్రాయిలర్లు, పక్షులు, బాతులు, ఇతర పెంపుడు పక్షులు (ఋణగ్రహీత/ఋణగ్రహీతలు ప్రస్తుతం కలిగి ఉన్నవి, తర్వాత కలిగి ఉండేవి.) అదే విధముగా పైన ఉదహరింపబడినది మరేదైనా ప్రదేశములో ఋణగ్రహీత/ఋణగ్రహీతల కోరిక మేరకు మరొకరికి అప్పగించబడినా లేక మరొకరికి పంపబడుచున్నా ఈ తనఖా వర్తిస్తుంది. మరియు

సి. (ii) ఈ హామీ అమలులో ఉండగా ఋణగ్రహీత/ఋణగ్రహీతలకు చెందిన కోళ్ళ మేత (ఏరూపములో ఉన్నప్పటికి) గుడ్లు, ఫీడర్లు, ఎగ్‌ట్రేలు, పెట్టెలు, ఇన్‌క్యుబేటర్లు, హేచర్, ఎగ్ గ్రేడింగ్ పరికరములు, ఎయిర్ కండిషనర్లు, గ్రైండర్లు, ఇతర యంత్రములు ప్లాంట్లు, ఎలక్ట్రిక్ మోటార్లు ఇతర విధములయిన ఎలక్ట్రిక్ పరికరములు, వాటి స్పేర్ పార్టులు, స్టోర్స్ రీప్లేస్‌మెంట్లు వాటికి సంబంధించిన ఆక్సెసరీలు (ఋణగ్రహీత/ఋణగ్రహీతలకు చెందిన ఋణమునకు సంబంధించిన ప్రాంగణం / పౌల్ట్రీఫారం /ఫారం హౌస్‌లలో ఉంచబడినవి) అదే విధముగా పైన ఉదహరింపబడినది ఋణగ్రహీత/ఋణగ్రహీతల కోరిక మేరకు మరొకరికి అప్పగించబడినా లేక మరొకరికి పంపబడుచున్నా ఈ తనఖా వర్తిస్తుంది. లోను అమలులో ఉన్న తరుణములో ఇక ముందు పైన ఉదహరింపబడినది మరొకరికి అప్పగించబడు సందర్భములకు, మరొకరికి పంపబడు సందర్భములకు కూడా ఈ క్లాజు వర్తిస్తుంది.

డి. ఋణగ్రహీత/ఋణగ్రహీతలకు చెందిన ప్రాంగణములో ఉండే గోబర్ గ్యాస్ హోల్డర్లు, గ్యాస్ పైపులు, సిలిండర్లు వాటి సంబంధిత చరాస్తులు, వాటికి సంబంధించిన స్టోర్సు విడి భాగములు, రిప్లేస్‌మెంట్లు, ఆక్సెసరీలు అయి ఉండి ఋణగ్రహీతల యొక్క ప్రాంగణంలో ఉన్నవి ప్రస్తుతం ఋణగ్రహీత/ఋణగ్రహీతలకు చెందినవి తర్వాత చెందునవి. అదే విధముగా పైన ఉదహరించబడినది ఋణగ్రహీత/ల కోరిక మేరకు మరొకరికి అప్పగించబడినా లేక మరొకరికి పంపబడుచున్నా ఈ తనఖా వర్తిస్తుంది.

ఇ. తెలంగాణ. రాష్ట్రములోని ______________ జిల్లా ______________ తాలుకా/మండలం ______________ గ్రామంలోని ______________ సర్వే నెంబరు/ప్లాట్ నెంబరులో గల ఋణగ్రహీత/లకు చెందిన భూములలో ప్రస్తుతం ఉన్న పంట లేక ఈ హామీ అమలులో ఉండగా ఇక మీదట వేయబడే పంటలకు ఈ తనఖా వర్తిస్తుంది. అంతే గాకుండా పంట కోసి, నూర్చబడి ఋణగ్రహీత/ల భూములలోనికి చేర్చబడిన లేక నిల్వ చేయబడిన పంటకు

కూడా ఈ తనఖా వర్తిస్తుంది. సదరు పంట ఋణగ్రహీత/ల కోరిక మేరకు మరొకరికి అప్పగించబడినా, లేక మరొకరికి పంపబడుచున్నా ఈ తనఖా వర్తిస్తుంది.

ఎఫ్.(i) పట్టు పురుగు కాయలు, మల్బరీ తోటలు, ఇరిగేషన్ పరికరములు, రియరింగ్ ట్రేలు, రాక్‌లు, వెదురు బుట్టలను, ఆకులు భద్రపరచే పెట్టెలు, గోతములు మొదలయినవి.

(ii) సిల్కు, ఇతర పదార్థములతో సహా ఉత్పత్తి అయిన వస్తువులు.

జి. (i) తెలంగాణ రాష్ట్రములోని .... జిల్లా. ____________________ తాలుకా/మండలం ____________________ గ్రామంలోని ఋణగ్రహీత/ల భూమిలో ఉన్న అన్ని విధములైన చెట్లు/మొక్కలు (పూల మొక్కలు అయినా కాకపోయినా) మరియు / లేదా పడిపోయిన చెట్లు/మొక్కలు, గడ్డి పంటలు కోయబడిన తర్వాత ఋణగ్రహీత/ల భూమిలో నిల్వ చేయబడినా, లేక ఋణగ్రహీత/ల కోరిక మేరకు మరొకరికి అప్పగించబడినా లేక మరొకరికి పంపబడుతున్నా ఈ తనఖా వర్తిస్తుంది.

(ii) తోటలో ఉత్పత్తి అయ్యే అన్ని రకముల పూలు, కట్ ఫ్లవర్స్ ఇతర పూల సంబంధమైన ఉత్పత్తులు, కలప, చెక్కలు, బెర్రీలు, ఫ్లవర్ స్టాక్‌లు, వ్రేళ్ళు, బార్కులు బార్క్ రెసిన్సు లేటెక్స్ పండ్లు మొదలయినవి హార్టికల్చరల్ సంబంధిత మామిడి, నిమ్మ, అరటి, జామ, బొప్పాయి, పైనాపిల్, జాక్‌ఫ్రూట్, సీతాఫలము, బెర్, జాముస్, అవొకడు, లనూల లిచ్చి, పామోగ్రనేట్, ద్రాక్ష ఫిగ్, ఆపిల్, అప్రికాట్, ఫియర్, పీచ్‌ప్లమ్, చెర్రి స్ట్రాబెర్రి రాస్‌బెర్రీ అటవీ సంబంధమైన కలప చెక్కలు, ఆకులు వ్రేళ్ళు మొదలైనవి సంబంధిత చెట్ల నుండి నరికి వేయబడి లేదా కోయబడి లేదా టాప్ చేయబడి లేదా సహజంగానే రాలి క్రిందపడి ప్రస్తుతం ఋణగ్రహీత/లకు చెందిన భూములలో పెంచబడుచున్నవి, లేక ఇక ముందు పెంచబడునవి లేక ఋణగ్రహీత/లకు చెందిన భూములలో ఉంచబడినవి లేక నిల్వ చేయబడినవి ఈ తనఖా క్రిందకు వస్తాయి. పైన ఉదహరించబడిన ఋణగ్రహీతల కోరిక మేరకు మరొకరికి అప్పగించబడినా లేక మరొకరికి పంపబడుచున్నా ఈ తనఖా వర్తిస్తుంది.

(iii) మరియు ఋణగ్రహీత/ల భూమిలో గాని లేక మరెక్కడయినా గోదాములలో గాని ఉంచబడిన లేక నిల్వ చేయబడిన అన్ని రకములు ఫర్టిలైజర్లు, వీడిసైడ్లు, పెస్టిసైడ్లు, కెమికల్స్ ఎరువులు మొదలయిన వాటికి కూడా ఈ తనఖా వర్తిస్తుంది. ఋణగ్రహీత/ల కోరిక మేరకు మరొకరికి అప్పగించబడినా లేక మరొకరికి పంపబడుచున్నా ఈ తనఖా వర్తిస్తుంది.

(iv) మరియు ఋణగ్రహీత/ల భూమిలో గాని లేక మరెక్కడయినా గోదాములలో ఉంచబడిన లేక నిల్వ చేయబడిన ఎలక్ట్రికల్ మోటార్లు పంపులు మొదలైనవి. పైపు లైన్లు స్ప్రేయర్లు మొదలయిన ఇరిగేషన్ పరికరములు మరియు ఒక చోట నుండి మరొక చోటికి తేలికగా తీసుకుపోయే యంత్ర పరికరములు, ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు ట్రక్కులు, ప్లాంట్స్ పరికరములు పనిముట్లు మొదలయినవి లాగుడు బండ్లు, ఇతర వాహనములకు ఈ తనఖా వర్తిస్తుంది. ఋణగ్రహీత/ల కొరకు అవి మరొకరికి అప్పగించబడిన లేక మరొకరికి పంపబడుచున్నా ఈ తనఖా వర్తిస్తుంది. అంతేగాక, ఈ క్లాజులో ఉదహరించబడినవి ప్రస్తుతం ఋణగ్రహీత/లకు చెందినా, లేక ఈ హామీ నిల్వలో ఉండగా సంక్రమించినా ఈ తనఖా వర్తిస్తుంది. అంతే గాకుండా, తనఖా పెట్టబడిన యంత్రములు, ప్లాంట్లకు అవసరమైన పనిముట్లు ఫిట్టింగ్స్ అక్సెసరీలు విడిభాగములు, సదరు యంత్రములకు రీప్లేస్‌మెంట్ జరిగినా మార్పులు చేర్పులు జరిగినా అవి అన్నీ తనఖా పరిధిలోకే వస్తాయి.

హెచ్. తెలంగాణ రాష్ట్రములోని ____________________ జిల్లా ____________________ తాలుకా/ మండలం ____________________ గ్రామంలోని ____________________ సర్వే నెంబరు/ప్లాట్ నెంబరులో

గల ఋణగ్రహీత/లకు చెందిన భూమిలో గాని లేక మరెక్కడయినా గాని ఉపయోగించబడే లేక నిల్వ చేయబడిన ఎలక్ట్రికల్ మోటార్లు పంపు సెట్లు ఇంజన్లు ట్రాక్టర్లు బుల్‌డోజర్లు ట్రక్కులు, ఎలక్ట్రిక్ పరికరములు పడవలు, ట్రైలర్లు వాటికి సంబంధించిన విడి భాగాలు, స్టోర్లు; రిప్లేస్‌మెంట్స్ అక్సెసరీలు, మొదలయిన వాటికి కూడా ఈ తనఖా వర్తిస్తుంది. అవి ప్రస్తుతం ఋణగ్రహీత/లకు చెందినవైనా, ఈ హామీ నిల్వలో ఉండగా చెందినా ఈ తనఖా వర్తిస్తుంది. అవి ఋణగ్రహీత/ల కోరిక మేరకు అవి మరొకరికి అప్పగించబడినా లేక మరొకరికి పంపబడుతున్నా ఈ తనఖా వర్తిస్తుంది.

(1) (ఎ) నుండి (బి) క్లాజులలో ఉదహరింపబడిన వాటినన్నింటికి గాని లేక కొన్నింటికి గాని వేటికవే విడివిడిగా పరిగణించినా లేక సమిష్టిగా పరిగణించినా, అన్నింటినీ కలిపి 'తాకట్టు పెట్టబడిన వస్తువులు' అని పరిగణిస్తారు. వాటి వివరాలు షెడ్యూలు -1లో పొందు పరచబడ్డాయి.

(2) ఋణముల/లు ఒకేసారి గాని లేక వాయిదాల పద్ధతిలోగాని ఋణగ్రహీత/లకు బ్యాంకు అందజేస్తుంది / అందజేసింది.

(3) ఏ ఉద్దేశ్యముతో ఋణము/లు మంజూరు చేయటం జరిగిందో, ఆ ఉద్దేశ్యమునకు సదరు మొత్తాన్ని వినియోగించుటకు ఋణగ్రహీత/లు అంగీకరిస్తున్నారు.

(4) ఈ దిగువ ఉదహరించిన ఋణములు చెల్లింపుకు గాను తనఖా పెట్టబడిన ఆస్తులను హామీగా ఉంచుటకు ఋణగ్రహీతల/లు అంగీకరిస్తున్నారు. ప్రస్తుతము తీసుకొనిన ఋణములకు అదే విధముగా ఇక ముందు తీసుకొనబోవు ఋణములకు కూడా ఈ హామీ వర్తిస్తుంది.

(1) ఋణము క్రింది బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తం, (2) మరేదైనా అకౌంట్ క్రింద బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తం సదరు మొత్తము ప్రస్తుతము చెల్లించవలసి ఉన్నా లేక ఇక ముందు చెల్లించవలసి ఉన్నా ఈ హామీ వర్తిస్తుంది. అదే విధముగా ఆ అకౌంట్ ఋణగ్రహీత/ల పేరు మీద ఉన్నా లేక ఇతరులలో కలిసి జాయింట్ అకౌంట్‌గా ఉన్నా ఫరం పేరుతో ఉన్నా లేక కంపెనీ లేక కంపెనీల పేరుతో ఉన్నా ఈ హామీ వర్తిస్తుంది. (3) ఋణములకు సంబంధించి మరియు / లేదా తనఖా ఆస్తికి సంబంధించి లేదా వాటి విక్రయము మొదలగు చర్యలకు సంబంధించిన బ్యాంకు ఏమైనా ఖర్చు పెట్టి ఉన్నచో సదరు ఖర్చులకు కూడా ఈ హామీ వర్తిస్తుంది. (4) ఈ క్లాజులో ఉదహరింపబడిన డ్యూస్, బాకీ, లయబిలిటీస్, కమీషన్, ఖర్చులు, ఛార్జీలు, ఎక్స్‌పెన్సెస్ వడ్డీ మొదలయిన వన్నీ మిగిలిన ఉన్నబాకీ (బ్యాలెన్స్ డ్యూ)గా పరిగణింపబడుతాయి.

(5) తనఖా పెట్టబడిన ఆస్తులు అన్నీ కేవలము బ్యాంకుకే చెందినవిగా పరిగణింపబడతాయి. ఈ హామీ క్రింద జమ చేసుకోదగినవిగా పరిగణింపబడతాయి. దైనందిన వ్యాపార లావాదేవీలలో భాగంగా తప్ప మరే విధంగాను ఈ హామీ అమలులో ఉండగా, బ్యాంకు యొక్క అనుమతి పొందకుండా, తనఖా పెట్టబడిన ఆస్తులను ఏ విధముగా గాని కుదవ పెట్టటడం గాని తనఖా పెట్టడం గాని, రూపాంతరం చెందించటం గాని చేయమని ఋణగ్రహీత/లు హామీ ఇస్తున్నారు. తనఖా ఆస్తిపై బ్యాంకుకు గల హక్కులకు భంగం ఏర్పడే విధముగా ఎటువంటి చర్యలకు ఋణగ్రహీత/లు పాల్పడరు. ఎవరయినా ఋణదాతగాని, లేక మరెవరయినా గాని, లేక ప్రభుత్వంగాని, లేక మునిసిపాల్ అథారిటీ గాని, లేక మరేదయినా సంస్థ గాని, బ్యాంకుకు తనఖా పెట్టబడిన ఆస్తులను జప్తు చేసి విక్రయించినట్లయితే, క్రయ ధనమును బ్యాంకుకు చెల్లించవలెనే తప్ప మరొకరికి చెల్లించరాదు. ఆ విధముగా ఎవరికయినా ముందుగా చెల్లించవలెనన్న ముందుగా బ్యాంకు యొక్క అనుమతి పొందవలసి ఉంటుంది. అంతవరకు తనఖా పెట్టబడిన ఆస్తులకు సంబంధించిన క్రయ ధనం, భీమా సొమ్ము, మొదలయినవన్నీ, బ్యాంకు తరుపున ఋణగ్రహీత/ల వద్ద ఉన్నట్లుగాను, ఆ మొత్తంమంతా బ్యాంకు యొక్క ఆస్తిగాను పరిగణింపబడుతుంది. అంతే గాకుండా తనఖా పెట్టబడిన ఆస్తులను ఏ విధముగానూ అమ్మకుండా బ్యాంకుచే ఆంక్షలు విధించ బడినప్పుడు, సదరు ఆస్తులను ఋణగ్రహీత/లు ఏ విధముగాను అమ్మరాదు.

(6) తనఖా పెట్టబడిన ఆస్తులను గాని లేక వాటిలో కొంత భాగాన్ని గాని ఋణగ్రహీత/లు అమ్మి బిల్ ఆఫ్ ఎక్స్చేంజ్ వచ్చినప్పుడు, దానిని కలెక్షన్ నిమిత్తం బ్యాంకులో మాత్రమే ప్రజెంట్ చేయవలెను. అంతే తప్ప మరొక వ్యక్తికి గాని లేక ఫరంకు గాని లేక కంపెనీకి గాని ఇవ్వరాదు. సదరు బిల్లును వసూలు నిమిత్తం బ్యాంకు అంగీకరించినపుడు, ఆ బిల్ ఆఫ్ ఎక్స్చేంజ్ ద్వారా వసులయిన మొత్తాన్ని బ్యాంకుకు చెల్లించవలసిన బాకీ క్రింద చెల్లు వేయటం జరుగుతుంది.

(7) తనఖా పెట్టబడిన ఆస్తులు గాని లేక వాటిలో కొంత భాగం కాని అరిగి పాడయి పోవడం గాని లేక మరొక విధంగా పనికి రాకుండా పోయినపుడు, వాటి స్థానములో అదే తరహాకు చెందిన క్రొత్త వాటిని ఏర్పాటు చేసుకోవచ్చు క్రొత్త వాటి విలువ కూడా పాత వాటి విలువకు సరి సమానంగా ఉండాలి. అయితే అంత మాత్రమున పాడయి పోయిన లేక పనికి రాకుండా పోయిన వాటిని బ్యాంకు యొక్క లిఖిత పూర్వక అనుమతి లేకుండా పారవేయటంగాని, మార్చటం గాని చేయు హక్కు ఋణగ్రహీతలకు లేదు. బ్యాంకు యొక్క లిఖితపూర్వక అనుమతి లేకుండా పాత వాటిని మార్చి క్రొత్తవి సమకూర్చుకొనరాదు.

(8) బ్యాంకు యొక్క ప్రతినిధులు లేక ఉద్యోగులు అప్పుడపుడు ఏ సమయములోనైనా తనఖా పెట్టబడిన వస్తువులు ఉన్న ప్రదేశములోనికి ప్రవేశించి తనిఖీ చేయుటకు ఋణగ్రహీత/లు అనుమతించవలెను. ఆ క్రమంలో ఇన్వెంటరీ కూడా నిర్వహించవచ్చు. తనిఖీకి అవసరమయిన అన్ని సదుపాయములను, బ్యాంకు ప్రతినిధులకు, ఉద్యోగులకు ఋణగ్రహీత/లు కల్పించవలసి ఉంటుంది.

(9) తనఖా పెట్టబడిన వస్తువులు ఉంచబడిన ప్రాంతణానికి చెల్లించవలసిన అద్దెలు, పన్నులు మొదలయినవి ఋణగ్రహీత/లు చెల్లిస్తూ ఉండాలి వాటిపై ఎటువంటి బాకీలు రాకుండా చూడాలి.

(10) తనఖా పెట్టబడిన వస్తువులు, తనఖా పెట్టబడిన ప్రాంగణమునకు అగ్ని ప్రమాదములు/ దొంగతనము మొదలయిన అవాంతరముల నుండి రక్షించుకొను నిమిత్తము భీమా చేయవలసి ఉంటుంది. ఎటువంటి తరహా భీమా చేయవలెనో సందర్భాన్ని బట్టి బ్యాంకు సూచిస్తుంది. బ్యాంకు సూచించిన విధముగా ఋణగ్రహీత/లు తనఖా ఆస్తులను భీమా చేయవలసి ఉంటుంది. బ్యాంకు సూచించే భీమా కంపెనీ లేక కంపెనీల ద్వారా మాత్రమే భీమా చేయవలసి ఉంటుంది. ఋణగ్రహీత/లు మరియు బ్యాంకు పేర ఉమ్మడిగా గాని, లేక బ్యాంకు సూచించిన వారి పేర గాని, భీమా చేయవలసి ఉంటుంది. భీమా చెల్లింపులను ఋణగ్రహీత/లు చేయవలసి ఉంటుంది. భీమా ద్వారా రసీదులు మొదలయిన వాటిని కూడా బ్యాంకు వద్దనే డిపాజిట్ చేయవలసి ఉంటుంది. భీమా ద్వారా ఏమయినా సొమ్ము సంక్రమించినట్లయితే, ఆ సొమ్మును బ్యాంకుకు రావలసిన బాకీ క్రింత చెల్లు వేసుకోవటం జరుగుతుంది.

11) తనఖా పెట్టబడిన వస్తువుల వెల ప్రస్తుత మార్కెట్ విలువ, మరి ఇతర వివరములకు సంబంధించిన డాక్యుమెంట్లు, పత్రములను బ్యాంకుకు అందచేయవలసి ఉంటుంది. ఎందుకంటే, తనఖాకు పెట్టబడిన వస్తువుల విలువపై ________%ను బ్యాంకు మార్జిన్‌గా ఉంచుకొనవలసి ఉంటుంది. ఎంత మార్జిన్ ఉండాలి అనేది ఎప్పటికప్పుడు తనఖా పెట్టబడిన వస్తువుల వెల లేక మార్కెట్ విలువను బట్టి బ్యాంకు నిర్ధారిస్తుంది. మార్జిన్ నిమిత్తం అవసరమయితే మరికొంత చరాస్థిని కూడా తనఖా పెట్టవలసినదిగా ఋణగ్రహీత/లను బ్యాంకు కోరవచ్చు తనఖా పెట్టబడిన వస్తువులను సంబంధించి బ్యాంకు ఎప్పటికప్పుడు నిర్ధారించే వెల లేక మార్కెట్ విలువ వాస్తవమేనని ఋణగ్రహీత/లు అంగీకరించి తీరాలి.

12) బ్యాంకులో కొనసాగుతున్న అలవాటు ప్రకారము ఋణగ్రహీత/లకు ఇచ్చిన ఋణముల ఖాతాలో గల రోజు వారీ బ్యాలెన్స్ ఆధారముగా నెలకొకసారి/మూడు నెలలకొసారి/ ఆరు నెలలకొసారి సంవత్సరమున కొకసారి గాని లేక మరొక విధంగా గాని వడ్డీ చెల్లించవలసి ఉంటుంది. వడ్డీ రేటు ఎంత అనేది ఎప్పటికప్పుడు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గైడ్‌లైన్స్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రైమ్ లెండింగ్ రేటు కన్న________% తక్కువ లేక ఎక్కువగా

ఉంటుంది లేక ఎప్పటికప్పుడు బ్యాంకు నిర్ధారించే రేటుపై ఆధారపడి ఉంటుంది. అయితే కనిష్ఠ వడ్డీ రేటు సంవత్సరానికి________% కన్నా తగ్గదు.

అయినప్పటికీ ఎప్పుడూనా వడ్డీరేటును మార్చే అధికారం బ్యాంకుకు ఉంటుంది. ఋణగ్రహీత/లు మార్చబడిన రేటు ప్రకారము వడ్డీ చెల్లించవలసి ఉంటుంది. ఈ రేటుకు వారు అంగీకరించినట్లే భావించబడుతుంది. ప్రైమ్ లెండింగ్ రేటు మార్చబడిన విషయము బ్రాంచ్ ఆఫీసులో నోటీసుపై వేయబడినా లేక ప్రదర్శించబడినా / ప్రతికలలో ప్రకటించబడినా / బ్యాంకు పాసు పుస్తకములో ఎంట్రీ చేయబడినా / ఋణగ్రహీత/లకు పంపే స్టేట్‌మెంట్ ఆఫ్ అకౌంట్‌లో ఉదహరించబడినా, వడ్డీ రేటు మారిన విషయము ఋణగ్రహీతలకు తెలిసినట్లుగానే పరిగణింపబడుతుంది.

అదే సందర్భములో బ్యాంకుకు గల ఇతర హక్కులకు తరుగోపాయములతో పాటుగా ఋణగ్రహీత/ల అవకతవకలను పాల్పడినా, లేక డబ్బు చెల్లించకపోయినా, మొత్తం ఋణముపై గాని లేక ఋణములో కొంత భాగముపైగాని అత్యధిక వడ్డీ రేటును విధించే అధికారం బ్యాంకుకు ఉంటుంది. అత్యధిక వడ్డీరేటు ఎంత కాలము విధించాలి అనేది కూడా బ్యాంకుకు విచక్షణాధికారంపై ఆధారపడి ఉంటుంది.

13. ప్రభుత్వము సబ్సిడీగా ఇచ్చిన రూ.________________లను ఋణగ్రహీతల పేరుతో టరమ్ డిపాజిట్ అకౌంట్‌లో కనీసం ________________ సంవత్సరములు ఉంచుటకు సబ్సిడీ పథకం ప్రకారం ఆ మొత్తాన్ని ఋణం చెల్లింపుకు వినియోగించేందుకు ఋణగ్రహీత/లు అంగీకరించుచున్నారు.

14. క్యాష్ క్రెడిట్ ఓవర్ డ్రాఫ్ట్ మరియు డిమాండ్ లోన్‌ల విషయములో బ్యాంకు చెల్లించవలసిన మొత్తమును వడ్డీ, కమీషన్ ఖర్చులు మొదలగు వాటిని కలుపుకుని, బ్యాంకు ఎప్పుడు అడిగితే అప్పుడు ఋణగ్రహీత/లు చెల్లించవలసి ఉంటుంది. అయితే క్యాష్‌క్రెడిట్, ఓవర్ డ్రాఫ్ట్ లేదా డిమాండ్ లోను క్రింద చెల్లించవలసిన మొత్తాన్ని వాయిదాల రూపములో చెల్లించుటకు బ్యాంకు అంగీకరించినట్లయితే, టర్మ్‌లోన్ చెల్లింపుకు సంబంధించిన నిబంధనలే అన్వయిస్తాయి. అయితే ఆ సందర్భములలో కొన్ని మార్పులను బ్యాంకు చేపట్టవచ్చు. టర్మ్‌లోను వాయిదాలలో చెల్లించే విధాన క్రమం షెడ్యూలులో ఉదహరించబడిన విధముగా ఉంటుంది. ఋణముల చెల్లింపులో వైఫల్యం చెందినట్లయితే అప్పటి నుండి చెల్లించవలసిన మొత్తం ఋణాన్ని వడ్డీతో సహా చెల్లించవలసిందిగా డిమాండ్ చేసే హక్కు బ్యాంకుకు ఉంటుంది.

ఈ క్రింది ఉదహరించబడిన వాటిలో ఒకటి గాని లేక అంతకన్న ఎక్కువగాని జరిగిన సందర్భములలో ఋణ చెల్లింపు డీఫాల్ట్/ ఎగవేత జరిగినట్లుగా పరిగణింపబడుతుంది.

ఎ) ఋణములకు సంబంధించిన షరతులను గాని, లేక అగ్రిమెంటులోని నిబంధనలను గాని ఉల్లంఘించుట,

బి) ఏ ఒక్క వాయిదా మొత్తాన్ని అయినా చెల్లించకపోవటం

సి) సకాలములో వడ్డీ చెల్లించకపోవటం.

డి) ఎవరయినా ఋణదాతతో ఋణగ్రహీత/లు ఏదైనా ఒప్పందం కుదుర్చుకోవటం లేక దివాల తీసే విధముగా వ్యవహరించుట.

ఇ) ఋణగ్రహీత/ల ఆస్తిపై గాని లేక కొంత భాగంపై గాని జప్తు వారంటు రావటం, అది జరిగిన 14 రోజుల లోపల ఆ వారంటు ఉపసంహరింప బడకపోవటం లేక ఋణగ్రహీత/ల వ్యాపార నిర్వహణ నిమిత్తం రిసీవర్‌ను నియమించబడటం లేక ఋణగ్రహీతల వస్తువులు లేక వ్యాపారాన్ని ప్రభుత్వం లేక మరేదయినా ప్రభుత్వ సంస్థ స్వాధీనం చేసుకోవటం, అందు వలన ఋణగ్రహీతల వ్యాపారం లేదా వ్యవసాయ కలాపాలు నిలిచిపోవటం.

ఎఫ్) ఋణగ్రహీత/ల భాగస్వులలో ఎవరయినా దివాలా తీసినట్లుగా ప్రకటింపబడటం లేక దివాల తీసిన ఋణగ్రస్థుల చట్టాన్ని ఉపయోగించుకుని రక్షణ పొందటం

జి) ఋణగ్రహీత/ల వ్యాపారాన్ని మూసి వేయటం లేక లిక్విడేట్ కావటం.

హెచ్) ఋణగ్రహీత/లు చెల్లింపులు చేయటాన్ని నిలిపివేయటం లేదా వ్యాపారాన్ని లేదా వ్యవసాయ పనులను నిలిపి వేయటం లేక నిలిపి వేయాలని నిర్ణయించుకోవటం లేక వ్యాపారాన్ని మొత్తంగా గాని లేక ఎక్కువ భాగం గాని డిస్పోజ్ చేయటం / వదులు కోవడం.

ఐ) మరే ఇతర ఋణాలు చెల్లించవలసిన సమయంలో చెల్లించబడక పోయి ఉండటం / బాధ్యతలు నిర్వహించ పోవటం.

జె) కీలకమైన అంశములకు సంబంధించి ఋణగ్రహీతలు/ బ్యాంకుకు అందించిన సమాచారం వాస్తవం కాక పోవటం.

కె) బ్యాంకుకు ఇవ్వబడిన హామీ యొక్క విలువకు భంగం కలిగించే లేక నష్టం కలుగజేసే సంఘటన ఏదైన జరగటం మరియు

ఎల్) ఋణాన్ని తిరిగి చెలించలేని స్థితికి ఋణగ్రహీత/లు వచ్చే పరిస్థితి ఏర్పడటం.

ఉదహరింపబడిన స్థితి లేక పరిస్థితులు ఉన్నాయా, లేదా అను విషయాన్ని నిర్ధారించటంలో బ్యాంకు యొక్క నిర్ణయమునకు తిరుగు ఉండదు. దానికి ఋణగ్రహీత/లు అంగీకరించవలసి ఉంటుంది.

పై చెప్పిన విధముగా డిఫాల్టు / ఎగవేత జరిగినపుడు బ్యాంకుకు ఈ క్రింది హక్కులు ఉంటాయి.

ఎ. ఇంకా చెల్లింపవలసి ఉన్న బాకీని వసూలు చేసుకోవచ్చు.

బి. బ్యాంకు నుండి సొమ్మును విత్‌డ్రా చేసుకొనకుండా నివారించటం.

సి. తనఖా పెట్టబడిన ఆస్తులు, వస్తువులను తన ఆఫీసర్లు, ప్రతినిధుల ద్వారా స్వాధీనము చేసుకోవటం అందు నిమిత్తం అవసరమయితే తాళములను పగులగొట్టి తనఖా పెట్టబడిన వస్తువులు, ఆస్తి ఉన్న ప్రదేశములోనికైనా ప్రవేశించటం.

డి. తనఖా పెట్టబడిన ఆస్తులు, వస్తువులను విడివిడిగా గాని లేక పెద్ద మొత్తములో గాని బహిరంగ వేలం టెండర్లు లేక ప్రైవేటు కాంట్రాక్టు లేక మరొక విధంగా గాని (బ్యాంకుకు ఉచితం మనిపించిన రీతిలో) అమ్మి, ఆ మొత్తాన్ని తనకు చెల్లించ వలసిన బాకీ క్రింద చెల్లు వేసుకోవటం

ఇ. అమ్మకానికి సంబంధించిన ఒప్పందాన్ని రద్దు చేయటం లేదా సవరించటం (ఈ సందర్భములలో నష్టం సంభవించిన లేక, ధర తగ్గినా, అందుకు బ్యాంకు బాధ్యత వహించనవసరం లేదు).

ఎఫ్. విక్రయానికి సంబంధించిన రసీదులను ఇచ్చి అమ్మకం ప్రక్రియ పూర్తి కావటానికి తగిన చర్యలు తీసుకోవటం.

6. బ్యాంకు చేపట్టిన విక్రయం యొక్క హేతు బద్ధత గురించి గాని బ్యాంకు చేపట్టిన ఇతర చర్యల గురించి గాని ఋణగ్రహీత/ల ఎటువంటి అభ్యంతరమును లేవనెత్తరాదు. తనఖా ఆస్తుల విక్రయం లేక వాటితో వ్యవహరించటంలో బ్యాంకు నిర్లక్ష్యంగా లేనప్పుడు అందు నిమిత్తము బ్యాంకు నియమించిన బ్రోకర్ లేదా

వేలం వేసిన వారు లేదా ప్రతినిధులు తప్పిదము వలన గాని లేక చర్యల వలన గాని ఎటువంటి నష్టం సంభవించినా అందుకు బ్యాంకు బాధ్యత వహించదు.

17. పైన ఉదహరించిన క్లాజు (15) క్రింద తనఖా పెట్టబడిన వస్తువులను గాని లేక వాటిలో కొంత భాగము గాని బ్యాంకు స్వాధీనము చేసుకొనబడినా, వాటిని అక్కడే ఉంచి వాటికి బ్యాంకు తాళం వేసుకోవచ్చు లేక వాటిని మరొక ప్రదేశానికి తరలించవచ్చు ఇండియన్ కాంట్రాక్టు చట్టంలోని సెక్షన్ 15లో ఏమి పేర్కొనబడినప్పటికి, బ్యాంకు స్వాధీనం చేసుకున్న తనఖా వస్తువులకు దొంగతనము వలన గాని, అగ్ని ప్రమాదము వలన గాని లేక వర్షం, వరదలు, భూకంపము లేదా విద్యుత్ ఘాతం లేక మరేదయినా కారణము వలన ఎటువంటి నష్టం సంభవించినప్పటికి అందుకు బ్యాంకు ఎటువంటి బాధ్యత వహించదు.

18. తనఖా పెట్టబడిన ఆస్తులు/ వాహనాలు మొదలయినవి సంబంధిత అధికారుల వద్ద రిజిస్టర్ చేయించవలసిన అవసరము ఉన్నట్లయితే ఋణగ్రహీత/లు వాటిని వెంటనే రిజిస్టర్ చేయించి రిజిస్టర్ చేయించిన ఏడు దినముల లోపల రిజిస్ట్రేషనుకు సంబంధించిన డాక్యుమెంట్లను బ్యాంకులో ఇవ్వవలసి ఉంటుంది.

19. అవసరమైనపుడు లేదా ఎప్పుడు అడిగితే అప్పుడు థర్డ్ పార్టీ సెక్యూరిటీని కూడ ఋణగ్రహీత/లు ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

20. ఋణగ్రహీత/లు బ్యాంకుకున్న బాకీకి సంబంధించిన హామీ, గ్యారంటీ, బాధ్యతల విషయంలో బ్యాంకుకు ఉన్న హక్కులను చట్టపరంగా సదరు బాకీకి సంబంధించి బ్యాంకుకు ఉండే సాధారణ లేక ప్రత్యేకమైన లేక ఏ విధముగాను ప్రభావితం చేయదు.

21. ఈ అగ్రిమెంటు క్రింద బ్యాంకుకు రావలసిన బాకీ విషయమై బ్యాంకు ఖాతా పుస్తకముల ఆధారంగా బ్యాంకు తయారు చేసే అకౌంట్ కాపీలో చూపబడిన మొత్తము వాస్తవమేనని ఋణగ్రహీత/లు అంగీకరించుచున్నారు సదరు అకౌంటు కాపీ బ్యాంకు యొక్క అకౌంటెంట్ల చేత గాని లేక అధీకృత బ్యాంకు ఆఫీసరు చేత గాని సంతకం చేయబడి ఉండవలెను. బ్యాంకు తత్సంబంధమైన వోచర్లు/డాక్యుమెంట్లు లేక పేపర్లు చూపనవసరము లేదు.

22 తనఖా పెట్టబడిన వస్తువులు ఉన్న చోట బ్యాంకు యొక్క నేమ్ బోర్డును ప్రదర్శించు హక్కు బ్యాంకుకు ఉంటుంది. అందుకు ఋణగ్రహీత/లు తన/తమ అంగీకారమును ఇందు మూలముగా తెలియజేయటమైనది

23. హామీ ఇవ్వబడిన ఆస్తిని బ్యాంకుకు తప్ప మరెవరికీ తనఖా పెట్టకుండా ఉండుటకు ఋణగ్రహీ అంగీకరించడమైనది.

24. హామీ ఇవ్వబడిన ఆస్తిపై చెల్లించవలసిన అన్ని రకముల చార్జీలను, పన్నులను ఋణగ్రహీతలు చెల్లించవలి ఉంటుంది. వాటిని సంబంధించి బ్యాంకుకు ఎటువంటి బాధ్యత లేనప్పటికి, సదరు చార్జీలు పన్నులను బ్యాం చెల్లించి ఆ ఖర్చులను ఋణగ్రహీత/ల ఖాతాలో కలపటం జరుగవచ్చు

25. ఈ క్రింది సందర్భములలో నిమిత్తం లేకుండా, ఈ అగ్రిమెంట్ అమలులో ఉన్నంతకాలం ఋణగ్రహీత/లక చెందిన ఋణములు బాకీలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఈ హామీ కొనసాగుతూనే ఉంటుంది.

ఎ. అకౌంట్స్ ఒడిదుడుకులకు లోనైనా, పార్ట్ పేమెంట్ జరిగినా, లోను ఖాతాలో ఎప్పుడయినా 'నిల్ బ్యాలెన్స్ లేదా క్రెడిట్ బ్యాలెన్స్ ఉన్న సందర్భములు

బి. బ్యాంకు డిమాండ్ చేసినందు వలన గాని లేక మరొక విధముగా గాని లోన్ మొత్తం గాని లేక పాక్షికంగా గాని చెల్లువేయబడిన సందర్భములు లేదా బ్యాంకుచే డిమాండ్ చేయబడిన తర్వాత కూడా ఎటువంటి చెల్లింపులు చేయని సందర్భములు

6. ఋణగ్రహీత/లు ఒకరి కన్న ఎక్కువ మంది ఉన్నప్పుడు, బ్యాంకుకు చెల్లించవలసిన బాకీని ఎవరికి వారే మిగిలిన వారి తరపున కూడా అంగీకరించి ఎకనాలెడ్జి చేయవచ్చు సదరు ఎకనాలెడ్జిమెంట్ అనేది చెల్లింపు చేయటం ద్వారా కావచ్చు లేక లిఖిత పూర్వకంగా వ్రాసి ఇవ్వటం జరుగవచ్చు ఆ విధమయిన ఎకనాలెడ్జిమెంటు వారిలో ఒకరు చేసినా, లేక కొందరు చేసినా, అది అందరి తరపున చేసినట్లుగానే పరిగణింపబడుతుంది.

7. బ్యాంకు చెల్లించవలసిన సొమ్మును పబ్లిక్ డిమాండ్ / మనీగా పరిగణించి, ఈ విధముగా వసూలు చేసుకునేందుకు ఋణగ్రహీత/లు అంగీకరించుచున్నారు. అందుకు సంబంధించిన చట్టము క్రింది అందు నిమిత్తము అంగీకారము ఇవ్వవలసి వచ్చినప్పుడు ఇందు ముఖముగా అంగీకరించుచున్నాడు/రు.

8. ఋణగ్రహీత/లు ఒకరికన్న ఎక్కువ మంది అయినపుడు ఎవరికి వారే స్వయంగాను, మిగిలిన వారితో కలిసి సమిష్టిగాను బాధ్యత వహించగలరు. ఈ అగ్రిమెంటులోని షరతులను వారందరూ అమలు చేయవలసి ఉంటుంది. వారిలో ఏ ఒక్కరు డిఫాల్ట్ అయినా, అందరూ కలిసి డిఫాల్ట్ అయినట్లుగానే పరిగణింపబడుతుంది.

9. ఆ అగ్రిమెంటు క్రింద ఋణగ్రహీత/లకు ఏదయినా నోటీసు పంపినట్లయితే ఆ నోటీసు వారికి గాని లేక వారిలో ఎవరికైనా స్వయముగా అందచేసినా లేక బ్యాంకులో వారు ఉదహరించిన చిరునామాకు పోస్టు ద్వారా పంపినా (నోటీసు పంపినప్పటికి అది వారి చిరునామా అయినా, కాకపోయినా) అది వారికి పంపినట్లుగానే పరిగణింప బడుతుంది. ఏదయినా నోటీసును ఆ విధంగా పోస్టు చేసినట్లయితే, వాస్తవానికి అది వారికి అందక పోయినప్పటికి, అది వారికి అందినట్లుగానే పరిగణింప బడుతుంది.

0. ఋణగ్రహీతలు ఒక సంస్థ కావచ్చు లేక ఒక సంస్థలో సభ్యులై ఉండవచ్చు అటువంటి సందర్భములలో ఈ హామీ అమలులో ఉండగా ఆ సంస్థలో ఏదైనా మార్పు జరిగినపుడు బ్యాంకుకు చెల్లించవలసిన అప్పులో ఏ మార్పు ఉండదు. అప్పు చెల్లించినట్లుగా పరిగణించబడదు. ఎవరయినా ఒక భాగస్థుడు చనిపోయిన లేదా సంస్థ నుండి వైదొలగిన సందర్భములలో మిగిలిన భాగస్థులతోనే బ్యాంకు లావాదేవీలను జరువ వచ్చు ఋణమునకు చెందిన ఖాతాలో డిపాజిట్లకు అనుమతించవచ్చు లేక సెక్యూరిటీలను విడుదల చేయవచ్చు అదే సందర్భములో, బ్యాంకుకు రావలసిన మొత్తమును వైదొలగిన భాగస్థుని నుండి గాని లేక చనిపోయిన భాగస్థుని వారసులు నుండి గాని వసూలు చేసుకునే హక్కు బ్యాంకుకు ఉంటుంది. అదే సందర్భములో వైదొలగిన భాగస్తునిలోకాని లేక చనిపోయిన భాగస్థుని వారసులతోగాని ప్రమేయము లేకుండానే భాగస్వామ్య సంస్థతో ఉచితమైన రీతిలో వ్యవహారములను నడుపు హక్కు బ్యాంకుకు ఉంటుంది. ఆ లావాదేవీలపై వైదొలగిన భాగస్థునికి గాని, చనిపోయిన భాగస్థులకు గాని ఎటువంటి హక్కులు ఉండవు.

31. లోను అకౌంటుకు సంబంధించి తనకు తెలిసిన విషయములను గాని, లేక ఋణగ్రహీత/లు అందించిన సమాచారమును గాని ఏదైనా ప్రభుత్వ శాఖకు గాని, వ్యవసాయ శాఖకు గాని లేక సహకార సంస్థకు గాని లేక అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, లేక మరేదయినా వాణిజ్య సంస్థకు అందజేయు స్వేఛ్ఛ బ్యాంకుకు ఉంటుంది.

అయితే బ్యాంకు ఇచ్చిన ఋణ సదుపాయములకు అదనముగా పైన ఉదహరించబడిన సంస్థలు ఋణగ్రహీత/లకు ఏమైనా అడ్వాన్సులను ఇచ్చినా, లేక సౌకర్యములను కలుగజేసినా, అందువలన ఋణగ్రహీతలపై బ్యాంకుకు గల హక్కులకు ఎటువంటి భంగము వాటిల్లదు.

32. ఈ అగ్రిమెంట్‌లోని విషయములు ఋణగ్రహీత/లకు చదివి వినిపించబడినది. ఆ విషయములను అర్థము చేసుకొని ఋణగ్రహీత/లు ఈ ఒప్పందము మీద సంతకము చేయడమైనది.

షెడ్యూల్ - 1

తనఖా పెట్టబడిన ఆస్తుల, వస్తువుల వివరములు

షెడ్యూల్ - 2

టర్మ్‌లోను తిరిగి చెల్లించు షెడ్యూలు

సంతకము చేసి అందజేయడమైనది

____

ఋణగ్రహీత/లు

హిందూ ఉమ్మడి కుటుంబ కర్తగా

____

సంతకము చేసి అందజేయడమైనది

పార్ట్‌నరషిప్ ఎక్కౌంటు / కంపెనీ ఎకౌంటు

M/s. ______________________________ తరపున

భాగస్థులు :

____

____

____

సంతకము చేసి అందచేయుటమైనది. ఇందుకు సంబంధించి కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ______________ తేదిన ఆమోదింపబడిన తీర్మానము పర్యవసానముగా కంపెనీ సీలువేయడమైనది.

కంపెనీ డైరెక్టర్ / కార్యదర్శి

1. ______________

2. ______________

పైన ఉదహరింపబడిన సొసైటి లిమిటెడ్ యొక్క సీలు

______________________________ సమక్షములో

______________________________ తేదీన జరిగిన సమావేశములో

చేయబడిన తీర్మానము పర్యవసానముగా